## ఊరూరా అభివృద్ధి..

■ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

# ఇంటింటికీ పథకాలు

- ■ గెలిపిస్తే ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తా
- ■ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మొద్దు
- ■ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- ■ సదాశివపేటలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

సదాశివపేట/ కంది/ కొండాపూర్, నవంబర్ 19 : సీం కేసీఆర్ ఊరూరా అభివృద్ధి చేశారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కోరారు. సదాశివపేట పట్టణంలోని 9, 10, 11, 12, 13, 14, 25, 20 వార్డుల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎన్నికల సమయానికి వచ్చే జగ్గారెడ్డికి గుణపాఠం చెప్పాలన్నారు. ప్రత్యర్థుల హామలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల కోసమే పని చేశానన్నారు. తనను గెలిపిస్తే సదాశివపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మార్పు, రాకముందు మార్పును గమనించాలని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పిచెరాగడి రేణుక శివకుమార్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్‌పాటిల్, రాజేశ్వరావు దేశ్‌పాండే, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు..**

సదాశివపేట మండలంలోని ముబారక్‌పూర్-బీ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, నాగరాజుతోపాటు సుమారు 200 మంది చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి**

**★ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖాజాఖాన్**

కంది మండలకేంద్రంలో హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖాజాఖాన్ స్థానిక నాయకులతో కలిసి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో ఉండే చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని, మరింత అభివృద్ధి జరగాలంటే మూడోసారి కేసీఆర్ సీఎం కావాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరాయని, ఓటేసే ముందు ఆలోచించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీటీసీ నందకిశోర్ ఉన్నారు.



సదాశివపేట మున్సిపాలిటీలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

**ఇంటింటికీ బీఆర్ఎస్ సైనికుల ప్రచారం**


బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని కొండాపూర్ మండలంలో హైదరాబాద్‌కు చెందిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ ప్రచారం చేశారు. అనంతసాగర్, సైదాపూర్, సైదాపూర్ తండా, రాంపూర్‌తండా, గోటీలగుట్ట, మాచేపల్లి, సీతారాంకుంట, దొబ్బకుంట, హరీదాస్‌పూర్, రాజీవ్‌తండా, పెద్దమ్మగడ్డ, జాలిగుట్ట తండాల్లో ప్రచారం చేశారు. ప్రచారంలో ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ పద్మావతీపాండురంగం, ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, సర్పంచ్‌లు రాములునాయక్, ధరమ్‌సింగ్, జయేందర్, నమ్య, రాజు, సునీల్, రమేశ్, నరేశ్ పాల్గొన్నారు.




కొండాపూర్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రదర్శిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, నాయకులు



కంది మండలకేంద్రంలో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖాజాఖాన్



సదాశివపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను శాలువాతో సన్మానిస్తున్న నాయకులు



సదాశివపేట : చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ముబారక్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client Rendedla Prashanth Reddy entered into an agreement of sale on 16-10-2023 with Smt. Swathi Kokkarla W/o. Pavan Kokkarla, Flat No.306, Block No. A-27, Sanskruthi Township, Pocharam Village, Ghatkesar Mandal, Ranga Reddy District for purchase of Plot No.151 adm.200 Sq. yards, Crystal County Phase-III, in Sy.Nos. 62/AA, 62/A1, 62/A2, 63/E2, 63/E3, 63/E, 63/A1, 63/A2, 63/AA, 63/AA1, 63/AA2, 63/EI, 63/EE, 63/AA3, 64/AA1, 64/A, 64/AA2, 65/A3, 65/A2, 65/A1/2 and 65/A1/1 situated at Bhanoor Village, Patancheru Mandal, Sanga Reddy District and paid substantial amount towards part of sale consideration.

Any person is having any right, title, interest in the above said plot, they may approach the undersigned with all original and relevant documents within seven days from the date of this publication. Thereafter my client will proceed with the Registered Sale deed in this favour from the vendor and no objections will be entertained.

Sd/- **B. Pandu Ranga Reddy,** B.A.L.L.B., Advocate, Flat No. 201, H.No. 9-6-115 & 126, Mookambika Residency, Road No.5, Durga Bhavani Nagar, Champapet, Hyderabad-500059, Cell: 9848067054

Dated: 19.11.2023

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

**NT-314452**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# ఎస్టీయూ జిల్లా కమిటీ ఎన్నిక

■ **జిల్లా అధ్యక్షుడిగా సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రాథోడ్**

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 19 : ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం నిజాం నిరంకుశ పాలనలోనే ఏర్పడిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అని ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్ అలీ పేర్కొన్నారు. ఎస్టీయూ 77వ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం పట్టణంలోని ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సయ్యద్ సాబేర్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రాథోడ్‌ను ఎన్నుకోగా, 17 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, జీపీఎఫ్‌కు బదులుగా, ఏజీ జీపీఎఫ్ అమలు చేయాలని, ఉద్యోగులకు ఆరోగ్యసంరక్షణ ట్రస్ట్‌తోపాటు ఆరోగ్యపథకం, పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుపై మార్గదర్శకాలు విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇఫ్తికార్ అలీ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర నాయకుడు కమల్ ఆహ్మద్ పరిశీలకుడిగా వ్యవహరించారు. ఎస్టీయూ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సయ్యద్ సాబేర్అలీ



శ్రీనివాస్ రాథోడ్


మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663

సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658

పటాన్‌చెరు : 80966 77657